భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

20, డిసెంబర్ 2025, శనివారం | భారత్ సమాచార్

# News Roundup : న్యూస్ రౌండప్




**భారత్ సమాచార్.నెట్, హైదరాబాద్ :**

 నేడు కేంద్రమంత్రి అమిత్ షాతో సహా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయి పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్, అమరావతి రహదారుల అనుసంధానంపై చర్చించారు.

 ప్రతి జిల్లాకు 200 కొత్త పెన్షన్లు మంజూరుకు సీఎం చంద్రబాబు అనుమతి ఇచ్చారు.

 రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, నన్నయ్య వర్సిటీలో నూతన భవనాలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.

 ఏపీలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు.

 ఈ నెల 22న జనసేన పార్టీలో ‘పదవి-బాధ్యత’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

 తెలంగాణ డీజీపీ ఎదుట ఒకేసారి 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఆరుగురు సీనియర్ నాయకులు ఉన్నారు.

 ఎన్టీఆర్ స్టేడియంలో నేటి నుంచి 38వ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది. విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించారు.

 సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే 124 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది.

 త్వరలోనే తనకు మంత్రి పదవి దక్కుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

 సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్ సహాయంతో ఆక్రమణలను గుర్తించి సుమారు రూ. 400 కోట్ల విలువైన భూమిని హైడ్రా కాపాడింది.

 సెమీఫైనల్‌లో భారత్ ఘనవిజయం సాధించింది; ఫైనల్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది.

 బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

 అమెరికాలో గ్రీన్ కార్డ్ లాటరీ ప్రోగ్రామ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.